www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శనివారం 01, మార్చి 2025

పేజీలు: 04



సీఎం రేవంత్ నివాసం ఉన్న ఇల్లు ఇదే..

## 40 ఏళ్లకు సీఎం హెూదాలో

# వనపర్తికి సీఎం రేవంత్‌రెడ్డి

- ఉన్నత విద్యాభ్యాసం వనపర్తిలో పూర్తిచేసిన రేవంత్
- నలభై ఏళ్ల కిందట చదువుకున్న మిత్రులు, గురువులను మరవని వ్యక్తిగా గుర్తింపు
- రేపు వెయ్యి కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్న సీఎం





చిన్ననాటి మిత్రుడిని ఆప్యాయంగా కౌగిలించుకుని గత జ్ఞాపకాలను పంచుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)
-జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి-ఫిబ్రవరి 28:

నలభై ఏళ్ల కిందట వనపర్తి పుర వీధుల్లో విద్యనభ్యసించి రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన ఎనుముల రేవంత్ రెడ్డి సీఎం హెూదాలో తొలిసారిగా వనపర్తికి రానున్నారు. వనపర్తిలో చదువుకున్న విద్యార్థిగా ఈ ప్రాంతంపై ఎనలేని ఆప్యాయత, అభిమానం ఉన్న ఆయన వనపర్తికి సీఎం హెూదాలో వస్తుండడంతో వనపర్తి జిల్లాలో ఆశలు భారీగా చిగురిస్తున్నాయి. మిగతా 2లో..

## వరంగల్ ఎయిర్‌పోర్టు అభివృద్ధికి

# కేంద్రం గ్రీన్‌సిగ్నల్



నేటి ఫోకస్ న్యూస్, ఫిబ్రవరి 28:

వరంగల్ జిల్లా మామునూరు విమానాశ్రయం అభివృద్ధికి ఎటుకెళ్లకు కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చింది ఎంతోకాలంగా తెలంగాణ ప్రభుత్వం ఈ విమానాశ్రయ అభివృద్ధి కోసం ప్రతిపాదనలు చేస్తున్న కేంద్రం నిమ్మకున్నిరెత్తినట్లు వ్యవహరిస్తుంది. కాగా ఎట్టకేలకు తాజాగా ఈ అభివృద్ధి పనులకు కేంద్రం అనుంచి అనుమతులు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. మిగతా 2లో..




2వ పేజీలో..

## పిసిసి విస్తృత స్థాయి సమావేశంలో

# పాల్గొన్న ఝాన్సీరెడ్డి

# నలభై ఏళ్లకు సీఎం హోదాలో
# వనపర్తికి రేవంత్ రెడ్డి



వనపర్తి జడ్పీ హైస్కూల్‌లో ఎనిమిదో తరగతి విద్యార్థిగా..



(మొదటిపేజీ తరువాయి..)

1980 నుంచి 85 వరకు ఉన్నత విద్యను వనపర్తి ప్రభుత్వ బాలుర పాఠశాలలో చదువుకునేందుకు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి ఇంటి సమీపంలో బోయ మశన్న నివాసంలో తన సోదరులతో కలిసి ఇక్కడే చదువుకునేవాడు. ఉన్నత విద్య అనంతరం ఇంటర్మీడియట్ విద్యను కూడా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతూ విద్యార్థి నాయకుడిగా చిన్నారెడ్డి గెలుపుకు వాల్ రైటింగ్ లు సైతం రాసేవాడు.

**మరవని అనుబంధం..**

వనపర్తిలో కొన్నాళ్లపాటే చదువుకున్నా ఇక్కడి అనుబంధాన్ని పిసిసి అధ్యక్షుడి హోదాలో ఎన్నికల సమయంలో వనపర్తికి వచ్చిన ప్రతిసారి సీఎం రేవంత్ రెడ్డి నెమరు వేసుకునే క్రమంలోనే ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. అలాంటిది ముఖ్య మంత్రి హోదాలో తన మిత్రులతో కలిసి సంభాషించేందుకు అలనాటి మధుర స్మృతులను జ్ఞప్తికి తెచ్చుకునేందుకు సీఎం హోదాలో స్నేహభావం విలువను చాటి చెప్పేందుకు తన మిత్రులతో రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సుమారు గంట నుంచి రెండు గంటల పాటు సమావేశం కానుండడం అధికారిక షెడ్యూల్ లో వెల్లడి కావడంతో రేవంత్ రెడ్డి చిన్ననాటి మిత్రులు తబ్బిబ్బి పోతున్నారు. అప్పట్లో చదువు చెప్పిన ఉపాధ్యాయుడు అయ్యలూరి రఘునాథ శర్మ ప్రస్తుతం పదవి విరమణ పొంది వనపర్తి వెంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తగా వ్యవహరిస్తున్నారు. ఆయన బోధనా స్ఫూర్తిని నెమరు వేసుకుంటూ ఆలయ నిర్వహణకు, అభివృద్ధికి చదువు చెప్పిన ఉపాధ్యాయుడిని మెప్పించేందుకు కోటి రూపాయలు ప్రభుత్వ నిధుల నుంచి ఇవ్వనున్నారు. తాను చదువుకున్న స్కూల్ అభ్యున్నతికి 47.50 కోట్లు కేటాయించనున్నారు. దీంతోపాటుగా 257 కోట్లతో 500 పడకల ఆసుపత్రి 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ 81 కోట్లతో కోర్టు కాంప్లెక్స్ 22 కోట్లతో ఐటీ టవర్ 40 కోట్లతో పెద్దమందడి రహదారి మరో 40 కోట్లతో గ్రామీణ రోడ్ల అభివృద్ధి వారి కోట్లతో ఎస్టి ఆవాస ప్రాంతాల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు 10329 మందికి రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రాష్ట్రంలోని ముస్లిం మహిళలకు కుట్టు మిషన్లను ఉచితంగా ఇచ్చేందుకు ఇక్కడే ప్రారంభించనున్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి అధ్యక్షతన రుణమేల, జాబ్ మేళా కింద 37 కంపెనీలతో వెయ్యి మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నేడు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించి రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయనున్నారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన అనంతరం పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించే భారీ బహిరంగ సభకు 50 నుంచి 60 వేల మందిని తరలించేందుకు ఎమ్మెల్యే మేఘారెడ్డి కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

**భారీగా వెలసిన ఫ్లెక్సీలు, కటౌట్లు**

వనపర్తిలో చదువుకున్న విద్యార్థిగా సీఎం రేవంత్ రెడ్డి వనపర్తికి వస్తుండడంతో సీఎం ముఖచిత్రాల ఫ్లెక్సీలతో వనపర్తి నిండిపోయింది. ఏ ప్రాంతం చూసిన రేవంత్ రెడ్డి ముఖచిత్రాలతో సీఎం ఫోటోలతో నిండిపోవడంతో మార్చి 2న జరగనున్న సీఎం సభ పై భారీగా అంచనాలు పెరిగాయి. ఇప్పటివరకు వెల్లడించిన అభివృద్ధి కార్యక్రమాలే కాకుండా మరికొన్నింటిని సీఎం రేవంత్ రెడ్డి స్వతహాగా ప్రకటించే అవకాశాలు ఉన్నాయని ఆయన చిన్ననాటి స్నేహితులు సైతం పలు అభివృద్ధి పనులపై ప్రతిపాదనలకు ఆమోదం కోరే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. దీనికి తోడు ప్రస్తుతం కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, కమ్యూనిస్ట్ పార్టీలలో ఉన్న చాలామంది ద్వితీయ శ్రేణి నాయకులు సైతం రేవంత్ రెడ్డికి నేరుగా పేరుతో పిలిచి మాట్లాడే సాన్నిహిత్యం ఉండే మిత్రులు నేటికీ ఉన్నారు. రాజకీయంగా సిద్ధాంతాలు విభిన్నంగా ఉన్నప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి రాకపై రాజకీయ వర్గాల మిత్రులలోనూ ఆసక్తి, ఉత్కంఠ, ఆశలు రేపుతున్నాయి.




## వరంగల్ ఎయిర్ పోర్ట్ అభివృద్ధికి
## కేంద్రం గ్రీన్ సిగ్నల్

(మొదటిపేజీ తరువాయి..)

32 సంవత్సరాల క్రితం మూతపడిన విమానాశ్రయాన్ని మళ్లీ యాక్షన్‌లోకి తీసుకురావాలని కేంద్రం నిశ్చయించుకుంది. ఇందుకు అడ్డుగా ఉన్న శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు 150 కిలోమీటర్ల దూరంలో మరో విమానాశ్రయం ఉండకూడదన్న ఒప్పందంపై కూడా కసరత్తులు చేసి.. ముందడుగు వేసింది. మామునూరు విమానాశ్రయ అభివృద్ధికి కేంద్రం అంగీకారం తెలిపింది. అయితే ఈ విమానాశ్రయ అభివృద్ధి కోసం ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం పలుమార్లు ప్రతిపాదనలు చేసింది. మామునూరు విమానాశ్రయ అభివృద్ధి ద్వారా వరంగల్ జిల్లాకు ఎంతో మేలు జరుగుతుందని తన ప్రతిపాదనల్లో పేర్కొంది. వరంగల్ జిల్లాలో విమాన ప్రయాణాల విస్తరణ, వ్యాపారం, పర్యాటకం అభివృద్ధికి ఈ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి చాలా కీలకంగా మారుతుందని చెప్పారు.

కానీ శంషాబాద్ విమానాశ్రయం నుంచి 150 కిలోమీటర్ల దూరంలో మరో ఎయిర్‌పోర్ట్ ఉండకూడని జీఎంఆర్ సంస్థతో ఒప్పందం ఉంది. అందువల్లే మామునూరు విమానాశ్రయ అభివృద్ధికి కేంద్రం అనుమతులివ్వలేకపోయింది. కాగా తాజాగా జీఎంఆర్ సంస్థతో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధులు ప్రత్యేక చర్చలు జరిపారు. ఈ చర్చల ఫలితంగా వరంగల్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి జీఎంఆర్ అంగీకరించింది. జీఎంఆర్ నుంచి అంగీకారం రావడంతో విమానాశ్రయ అభివృద్ధి పనులను చేపట్టడానికి కేంద్రం కూడా ఆమోద ముద్ర వేసింది. అంతేకాకుండా త్వరితగతిన విమానాశ్రయ అభివృద్ధి పనులను ప్రారంభించాలని కూడా ఆదేశాలు జారీ చేశారు.

మామునూరు విమానాశ్రయ విస్తరణకు కావాల్సిన 256 ఎకరాల సేకరణ కోసం రూ.205కోట్ల నిధులు విడుదల చేస్తూ తెలంగాణ ప్రభుత్వం గతంలో జీవోను కూడా విడుదల చేసింది. విమానాశ్రయ నిర్మాణానికి సంబంధించి డిజైన్లు సిద్ధం చేయాలని ఎయిర్ పోర్ట్ అథారిటీకి రోడ్లు, భవనాల శాఖ లేఖ రాసింది. ఈ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి అడ్డుగా ఉనన 150 కిలోమీటర్లలో మరో విమానాశ్రయం ఉండకూడదన్న ఒప్పందాన్ని జీఎంఆర్ సంస్థ విరమించుకుంది. మామునూరు విమానాశ్రయం ఇప్పటికే 696 ఎకరాల్లో ఉంది. ఆ భూమికి అదనంగా ఇప్పుడు మరో 253 ఎకరాల భూమిలో అభివృద్ధి పనులు జరగనున్నాయి. ఈ అభివృద్ధి పనుల్లో భాగంగా మరో కొత్త రన్‌వే నిర్మించనున్నారు. టెర్మినల్ బిల్డింగ్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్, నేవిగేషన్ ఇన్‌స్ట్రుమెంట్ ఇన్‌స్టాలేషన్ నిర్మాణాలు చేపట్టనున్నారు. ఈ మేరకు విషయాన్ని రోడ్లు, భవనాల శాఖ వెల్లడించింది. భారత్, చైనా యుద్ధం సమయంలో ఈ ఎయిర్‌పోర్ట్ కీలక పాత్ర పోషించింది.

## పిసిసి విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న ఝాన్సీరెడ్డి

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 28:

2025 ఫిబ్రవరి 28న, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ తొలిసారిగా తెలంగాణకు విచ్చేశారు. ఈ సందర్భంగా, టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన, హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శిరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రులు, వివిధ జిల్లా అధ్యక్షులు, కార్పొరేషన్ చైర్మన్లు, పార్టీ సీనియర్ నాయకులు, మరియు పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. మీనాక్షి నటరాజన్ సింప్లిసిటీకి పేరుంది, అందుకే వారి విజ్ఞప్తి మేరకు, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఎలాంటి హంగులు, ఆర్భాటాలు లేకుండా సమావేశాన్ని నిర్వహించారు. స్వాగత తోరణాలు, ఫ్లెక్సీలు, బొకేలు, శాలువాలు ఏర్పాటు చేయవద్దని ఆయన నాయకులకు సూచించారు. ఈ యొక్క సమావేశంలో, పార్టీ శ్రేణులతో సమన్వయం,



రాబోయే ఎన్నికల వ్యూహాలు, మరియు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం వంటి అంశాలు చర్చించారు. మీనాక్షి నటరాజన్ పార్టీ కార్యకర్తలకు మార్గదర్శకత్వం అందించారు మరియు రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి సూచనలు చేశారు. ఝాన్సీ రాజేందర్ రెడ్డి నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలను మెరుగుపరచడం కోసం తన అభిప్రాయాలను పంచుకున్నారు.



# బిసి రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ అంతర్జాతీయ సైన్స్ డే దినోత్సవం





**ఫోకస్ న్యూస్ ( సంగారెడ్డి ) ఫిబ్రవరి 28**

సంగారెడ్డి జిల్లా మండలంలో కొత్లాపూర్ గ్రామంలో బీసీ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ సైన్స్ డే దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఇలాంటి ప్రయోగాలు చేస్తున్నారని విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువ మరింత పెంచుకోవాలని తద్వారా మరిన్ని ఆవిష్కరణలు చేయవచ్చని ఆవిష్కరణ ద్వారా ప్రజలకు మరింత సౌకర్యం ఏర్పడుతుందని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పేర్కొన్నటువంటి పరిస్థితి విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశారు. విద్యార్థులు సైన్స్ పట్ల ఉన్నటువంటి ఆసక్తిని ఉపాధ్యాయులు గుర్తించి వారికి తగిన ప్రోత్సాహం అందించడంతో విద్యార్థులు ఇలాంటి ప్రయోగాలు చేస్తున్నారని ముందు రాబోయే రోజుల్లో విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువ మరింత పెంచుకోవాలని తద్వారా మరిన్ని ఆవిష్కరణలు చేయవచ్చని ఆవిష్కరణ ద్వారా దేశానికి రాష్ట్రానికి మన ప్రాంతానికి పలు రంగాల్లో మరిన్ని సేవలందించే అవకాశం ఉంటుందని ప్రజలకు ఆవిష్కరణ ద్వారా మరింత సౌకర్యం ఏర్పడుతుందని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పేర్కొన్నటువంటి పరిస్థితి ఉంది ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కే స్రవంతి, వైస్ ప్రిన్సిపాల్ జి మహేశ్వరి, క్లాస్ టీచర్ మునియమ్మ, విద్యార్థులు రుమాండ్ల విశాలాక్షి మరియు తోటి బాల బాలికల విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



## సీఎం రాకను అడ్డుకుంటాం

### -తెలంగాణ విద్యార్థి పరిషత్ జిల్లా అధ్యక్షులు వంశీ యాదవ్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

మార్చి 2న, వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు వస్తున్న సీఎం రేవంత్ రెడ్డి రాకను టీజీవిపి ఆధ్వర్యంలో అడ్డుకుని తీరుతామని జిల్లా అధ్యక్షులు వంశీ యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడుస్తున్నప్పటికీ పెండింగ్ లో ఉన్న 5800 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతోందని ఆ శాఖకు మంత్రిని నియమించి విద్యాశాఖకు కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు. గురుకుల హాస్టల్లలో విద్యార్థులు పిట్టల్లా రాలిపోతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించకపోవడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు శివ, కార్యదర్శి దేవి ప్రసాద్, శ్రీమన్, బబ్లు, మనీ, శివ తదితరులు పాల్గొన్నారు.



## దాట్ల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు

**నేటి ఫోకస్ న్యూస్ (దాట్ల, దంతాల పల్లి, మహబూబాబాద్) ఫిబ్రవరి 28:**

దంతాలపల్లి మండలంలోని దాట్ల ప్రాథమిక పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్కే ఆశ గారు మాట్లాడుతూ తార్కిక ఆలోచన పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులు విద్యార్థులు పరిశోధన చేయుటకు ప్రేరణ కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు చింతల సురేష్ గారు మాట్లాడుతూ దాట్ల ప్రాథమిక పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలు 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ ప్రభావాన్ని కనుగొన్నందుకు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న సైన్స్ దినోత్సవం జరుపుకోవడం ఎంతో స్ఫూర్తిదాయకామని పిల్లలకు వివరించడం జరిగింది, ఇలాంటి సైన్స్ డే కార్యక్రమాలు పాఠశాలలో జరపడం అభినందనీయమని, ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందుతుందని, తన చుట్టూ ఉన్న పరిసరాలను విద్యార్థులు నిశితంగా పరిశీలిస్తారని, మూఢనమ్మకాలపై అవగాహన పొందుతారని , విద్యార్థులు శాస్త్రీ ఆలోచన పెంపొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సైన్స్ కు సంబంధించిన జీర్ణ వ్యవస్థ, శ్వాస వ్యవస్థ, జల చక్రం, జంతువుల జీవన విధానం, ఆహార పిరమిడ్ కార్బన్డయాక్సైడ్ వాయువును గుర్తించడం వంటి ప్రాజెక్ట్స్ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, అనిత కుమారి, కవిత ,అపర్ణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి



### - మల్యాల శాస్త్రవేత్త డాక్టర్ మాలతి

### - పెద్ద వంగరలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**పెద్దవంగర, నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు, ఫిబ్రవరి 28:**

విద్యార్థుల్లో శాస్త్ర దృక్పథం పెంపొందించి పెంపొందించేందుకు గ్రామీణ స్థాయి విద్యార్థులను ప్రోత్సహించాలని కృషి విజ్ఞాన కేంద్రం మల్యాల శాస్త్రవేత్త డాక్టర్ మాలతి అన్నారు. సిరి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు శ్రీనివాస్ ఆర్థిక సహకారంతో మండల కేంద్రంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కృషి విజ్ఞాన కేంద్రం ,మల్యాల శాస్త్రవేత్త డాక్టర్ మాలతి, తొర్రూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నందా దేవి పల్లె సృజన సీ.ఈ.వో సుభాష్ చంద్ర ముఖ్యపాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు. అనంతరం పాఠశాల హెచ్ఎఫ్ బుధారపు శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. శాస్త్రవేత్త మాలతి డాక్టర్ నందా దేవితో కలిసి మాట్లాడుతూ.. విద్యార్థులకి మెడికల్ రంగంలో కావలసిన సలహాలు సూచనలు తెలియపరిచారు. విద్యార్థులు నిర్వహించిన బ్లడ్ గ్రూపింగ్ పరీక్షలలో ఆసక్తిగా తిలకించడం జరిగింది. తర్వాత పల్లె సృజన సీ.ఈ.వో విద్యార్థులకు గ్రామీణ స్థాయి ఆవిష్కరణలను పరికరాలు యంత్రాలు తీసుకువచ్చి విద్యార్థులకు ప్రదర్శించారు. ఈ ప్రదర్శన విద్యార్థులకు ఎంతగానో ఆసక్తిని పెంచుతుంది అన్నారు.

విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి గ్రామీణ స్థాయి ఆవిష్కరణలను విద్యార్థులను ప్రోత్సహించారు. చివరగా ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం రాజలింగం, తఖీ పాషా, గౌరీ శంకర్, రమేష్, శ్రీధర్, ముఖేష్, అంజయ్య ,సదయ్య, సారయ్య, సత్యం, ప్రభాకర్, కరుణ, సువర్ణ, హైమ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్టీ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు భోజనం పెట్టలేదనేది అవాస్తవం

### ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ ఫిబ్రవరి 28**



నాగర్ కర్నూల్ జిల్లా బలుమూరు మండలం విద్యార్థులకు భోజనం పెట్టలేదనేది ఆవాస్తవని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తెలియజేస్తూ కొండనాగల్ గ్రామంలో ఉన్నటువంటి గిరిజన సంక్షేమ శాఖ వసతిగృహమునందు పదవ తరగతి విద్యార్థులు ఉపవాసం ఉండడంతో పక్కనే ఉన్న గంగమ్మ దేవాలయంలో భోజనం స్వీకరించారు అని అన్నారు మిగిలిన విద్యార్థులకు వసతి గృహంలోనే భోజనం ఏర్పాటు చేశారు ఎస్టీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులతో మాట్లాడిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ. కొండనాగులలో బాలుర ఎస్టి వసతి గృహంలో విద్యార్థులు పస్తులు ఉంటున్నారని తప్పుడు సమాచారంతో క్షేత్రస్థాయిలో పరిస్థితిని తెలుసుకోలేని.అసమర్థత ప్రతిపక్ష నాయకుడు కేటీఆర్ తన ట్విట్టర్ వేదికగా వాస్తవం తెలుసుకోకుండా ప్రజా ప్రభుత్వాన్ని బదనం చేయాలని కుట్రలో భాగంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారు.కొండనాగుల బాలుర ఎస్టి వసతిగృహంలో ఉన్నటువంటి కొంతమంది విద్యార్థులు శివరాత్రి పండుగ సందర్భంగా ఉపవాసం ఉండడం జరిగింది కొంతమంది విద్యార్థులు స్థానికంగా ఉండే గంగమ్మ గుడి వద్ద ఏర్పాటుచేసిన ఉపవాస కార్యక్రమానికి హాజరైనారు మిగిలిన విద్యార్థులు వసతి గృహం లోనే భోజనం ఏర్పాటు చేయడమైనది వాస్తవం తెలుసుకోకుండా ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయాలని ఉద్దేశంతో కేటీ రామారావు ట్విట్టర్ వేదికగా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. బిఆర్ఎస్ 10 సంవత్సరాల కాలంలో సంక్షేమ వసతి గృహాలు గురుకుల గురుకులాలను పట్టించుకునే నాధుడే లేదు .ఇప్పుడు ఈ యొక్క ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యార్థులకు మిస్ చార్జీలు గాని కాస్మోటిక్ చార్జీలను పెంచి వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఈ యొక్క ప్రభుత్వం పనిచేస్తుంది ఇది చూసి ఓర్వలేని ప్రతిపక్ష పార్టీ నాయకులు వాస్తవం తెలుసుకోకుండా తప్పుడు ప్రచారం చేస్తున్నారు ఇప్పటికైనా బుద్ధిమానుకొని క్షేత్రస్థాయిలో వచ్చి పరిశీలన చేసి మాట్లాడితే బాగుంటుందని కేటీఆర్ కు హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో డి టి డి ఓ పిరంగి స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు మండల నాయకులు పాల్గొన్నారు.

# మోడాల సుజాత సేవలు చిరస్మరణీయం

**-ఘనంగా ఆమె వర్ధంతి వేడుకలు.**
**-కుటుంబ సభ్యుల ఆద్వర్యంలో రోగులకు పండ్ల పంపిణీ.**
**-అనాధలకు అన్నదానం.**
**-పాల్గొన్న ఆర్ఎంఓ శివప్రసాద్, హెచ్ఓడి సుధారాణి.**




వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్

ప్రభుత్వ ఆరోగ్య పర్యవేక్షణ అధికారిగా, మోడాల కవిత (సుజాతాదేవి) వైద్య, సామాజిక సేవలు చిరస్మరణీయమని వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ శివప్రసాద్ అభినందించారు. వనపర్తిలో శుక్రవారం ఆమె ద్వితీయ వర్ధంతి వేడుకలు, కుటుంబ సభ్యుల ఆద్వర్యంలో ఘనంగా జరిగాయి. రోగులకు పండ్లు పంచి అనాధలకు అన్నదానం చేసి, అమె చిత్రపటానికి నివాళి అర్పించారు.

సుజాతాదేవి భర్త మోడాల చంద్రశేఖర్, కూతురు డాక్టర్ మోడాల రచన నేతృత్వంలో వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఆర్ఎంఓ శివ ప్రసాద్, జనరల్ మెడిసిన్ హెచ్ఓడి సుధారాణి ఆద్వర్యంలో, రోగులకు పండ్లు పంచి పెట్టారు. అనంతరం సుజాతాదేవి చేసిన వైద్య, సామాజిక సేవలను కొనియాడారు. ఆ తర్వాత మోడాల చంద్రశేఖర్ మాట్లాడుతూ తాను అనారోగ్యంతో పోరాటం చేస్తూనే, నాకు గొప్ప భార్యగా తోడ్పాటు అందిస్తూ మా కూతురు రచన వైద్య విద్యకోసం, తన జీవితాన్నే త్యాగం చేసి ఆ ప్రయత్నంలో గెలిచి కూతురిని డాక్టర్ ని చేసి, ప్రజలకు అంకితమిచ్చి, అందరి మనసుల్లో శాశ్వత స్థానం సంపాదించారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హౌస్ సర్జన్ లు డాక్టర్ శ్రావ్య, డాక్టర్ సందేశ్, పాత్రికేయులు మల్యాల బాలస్వామి, శివ, సామాజిక కార్యకర్త సాయికుమార్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మేరు కులస్తులను బి.సి (ఎ)లో చేర్చాలి

**మేరు సంఘం అధ్యక్షుడు కీర్తి రాజ్ కమల్**




జనగామ నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 28

కుట్టు మిషన్ వృత్తి దారులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన మేరు కులస్తులను బి.సి (ఎ) లో చేర్చాలని మేరు సంఘం పాలకుర్తి మండల అధ్యక్షుడు కీర్తి రాజ్ కమల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కుట్టు మిషన్ సృష్టి కర్త ఎలియాస్ హెూవే జన్మదినం ఫిబ్రవరి 28 తేదీ ని పురస్కరించుకుని శుక్రవారం టైలర్స్ డే వేడుకలను మేరు సంఘం భవనంలో ఏర్పాటు చేయగా కీర్తి రాజ్ కమల్ మేరు కుల దైవం శ్రీ శ్రీ శ్రీ జఠగిరి శంకర దాసమయ్య, ఎలియాస్ హెూ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. సమాజంలో కుట్టు మిషన్ వృత్తి పై ఆధారపడిన మేరు కులస్తుల జీవనం రెక్కాడితే డొక్కాడని విదంగా అగమ్యగోచరంగా మారిందని,రెడిమేడ్ దుస్తుల పరిశ్రమలతో బతుకు కుదేలై చాలీ చాలని పనులతో కొట్టుమిట్టాడుతున్న మేరు కులస్తులకు ప్రభుత్వం కమీషన్ ను ఏర్పాటు చేయాలని,తిరిగి చెల్లించని ఋణాలను, వడ్డీ లేని ఋణాలను, అందించాలని, ప్రతి కుంటుంబానికి ఆటో మెటిక్ జుకీ మిషన్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి సోమ వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి,మండల ప్రధాన కార్యదర్శి కొత్తకొండ వాసు, మండల సహాయ కార్యదర్శి గూడూరు లెనిన్, సంగ వెంకటేశ్వర్లు, గూడూరు నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం




తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 28

డివిజన్ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా భౌతిక శాస్త్రవేత్త సర్ సివి రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో పలు సైన్స్ ప్రయోగాలు నిర్వహించారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు.ఈ సందర్భంగా హెచ్ఎం శారదా దేవి మాట్లాడుతూ...

విద్యార్థులు సైన్స్ పై అవగాహన పెంచుకోవాలని, సైన్సు ద్వారానే సమాజ పురోగతి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్ హైమావతి, విమలాదేవి, రాయల్, రేణుక, దర్గా హుస్సేన్, రిజ్వానా, పల్లవి తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు

**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు.మార్చి 2న జిల్లా పర్యటనను దృష్టిలో ఉంచుకొని శుక్రవారం ఉదయం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలక్టర్ (లోకల్ బాడీస్) సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. వెంకటేశ్వర్లు, జడ్పి సిఇఒ యాదయ్య, డిఎస్పీ వేంకటేశ్వర రావు, ఇతర సంబంధిత అధికారులతో కలిసి కేడిఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో జరుగుచున్న ఏర్పాట్లను పర్యవేక్షించారు.

బహిరంగ సభకు వచ్చే అతి ప్రముఖులు, రాష్ట్ర స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలకు అవసరమైన వసతులు పకడ్బందీగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# మున్నూరు రవీందర్ కు ఘన స్వాగతం

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



ప్రముఖ బిజెపి రాష్ట్ర నాయకులు, సీనియర్ న్యాయవాది మున్నూరు రవీందర్ విదేశీ పర్యటన ముగించుకొని శుక్రవారం స్వదేశానికి చేరుకున్న సందర్భంగా బిజెపి జిల్లా నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. వ్యక్తిగత పర్యటన నిమిత్తం రెండు నెలల క్రితం లండన్ వెళ్లిన రవీందర్ పర్యటన ముగించుకుని వనపర్తికి రావడంతో బిజెపి జిల్లా అధ్యక్షులు నారాయణ ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఆయన నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీశైలం, బండారు కుమారస్వామి, వెంకటేశ్వర రెడ్డి, పెద్దిరాజు, రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.